www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 12, ఆగస్ట్ 2024 పేజీలు 4



# అన్ని దానాల్లో విద్యాదానం గొప్పది

- కార్పొరేట్ స్థాయిలో కొన్నూరు ప్రభుత్వ పాఠశాల
- సామాజిక స్పృహతో నిధులు సమకూర్చిన శరత్ రెడ్డిని అభినందించిన మంత్రి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**అన్ని దానాల్లో కెల్ల విద్యాదానం** చాల గొప్పదని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం లోని మదనాపూర్ మార్కెట్ యార్డు నూతన పాలక వర్గానికి ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన చైర్మన్‌గా పల్లే పాగు ప్రశాంత్, వైస్ చైర్మన్ కే.తిరుపతి రెడ్డితో పాటు కమిటీ సభ్యుల చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రూ.2.18 కోట్ల వ్యయంతో నిర్మించిన కొన్నూర్ 33/11 కే.వి. సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆరోగ్య సబ్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన మిగతా 2లో..





## జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం

# శోచనీయం

## ఏఐపీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆధిత్య రెడ్డి



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో శుక్రవారం తెల్లవారుజామున ఓ పిజిటి (పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ) వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేయడం శోచనీయమని ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్‌జికర్ వైద్య కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సెకండియర్ చదువుతున్న ఆమె గురువారం రాత్రి విధుల్లో ఉండగా శుక్రవారం ఉదయం ఆసుపత్రిలోని మూడో అంతస్తులో ఉన్న సెమినార్ హాల్‌లో అర్ధ నగ్నస్థితిలో శవమై కనిపించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు ప్రాథమిక పోస్టుమార్టంలో నిర్ధారణ కాగా మర్మాంగాలు, నోరు, కళ్ళ నుంచి రక్తస్రావం జరిగినట్లు తెలిసిందన్నారు.

ఇదిలా ఉండగా శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య ఆమె మిగతా 2లో..



# 9 మంది కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

- 3 కోడి పుంజులు, 7 సెల్ ఫోన్లు, 8290/- రు: అదుపులోకి తీసుకున్న పోలీసులు..

2



# 9 మంది కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

- 3 కోడి పుంజులు, 7 సెల్ ఫోన్లు, 8290/- రు: అదుపులోకి తీసుకున్న పోలీసులు..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 11:**
కోడిపందెం నిర్వహించే 9 మంది ఆటగాళ్లను బోయినపల్లి పోలీసులు అరెస్టు చేశారు. శ్రావణమాసం బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరుగుతుంటే, పందెం రాయుళ్లు మాత్రం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద కోడి పంద్యాలు నిర్వహిస్తున్నారన్న పక్క సమాచారంతో ఘటన స్థలానికి చేరుకొని, వారిని అదుపులోకి తీసుకున్నామని ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ... జంతువుల చట్టాన్ని ఉల్లంఘిస్తూన్న, కోడిపందెం ఆటగాళ్లను 9 మంది సభ్యులను, అరెస్టు చేసి వారి వద్ద 7 సెల్ ఫోన్లు, మూడు కోడి పుంజులను, 24 కోడి కత్తులను, 8290 రూపాయలు నగదును పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం శోచనీయం

(మొదటి పేజీ తరువాయి)

హత్యకు గురై ఉండొచ్చని సీనియర్ పోలీసు అధికారి వెల్లడించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ప్రాణాలు పోసే వైద్యులను అత్యంత కిరాతకంగా లైంగిక దాడి చేసి హత్య చేయడం సహించరానిదని నిందితులు ఎంతటి వారైనా వారిని ఉరి తీయించాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న వైద్యులపై లైంగిక దాడులు చేసి హతమార్చే సంస్కృతి మంచిది కాదని ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతే దేశవ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.



# దానాల్లో విద్యాదానం గొప్పది








(మొదటి పేజీ తరువాయి)

నూతన గ్రామ పంచాయతీ భవనంతో పాటు కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. కొన్నూరు ఉన్నత, ప్రాథమిక పాఠశాలను దాదాపు రూ. 1.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో ఆధునికంగా నిర్మించగా మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఉన్నత పాఠశాలకు రూ. 54.34 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ. 8.77 లక్షలు మంజూరు చేయగా మిగిలిన మొత్తం స్థానిక ఎంపిటిసి. శరత్ రెడ్డి విరాళంగా ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాటశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహించే విధంగా నిర్మాణం చేశారు. కొన్నూర్ గ్రామంలో సకల సౌలతులతో కూడిన సరస్వతి ఆలయం ఏర్పడిందని పాఠశాలను అభివర్ణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి పెద్ద మనసుతో నిధులు విరాళం చేసిన శరత్ రెడ్డి, కొండా రెడ్డి లను అభినందించారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల పాటు బదిలీలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిఈఒ గోవిందరాజులు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఎంపీటీసీ శరత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన జర్నలిస్టు యోధుడి అంత్యక్రియలు

- కన్నీరుమున్నీరైన జర్నలిస్టు లోకం
- వృత్తిని నమ్ముకుంటే చావేనా?

**వరంగల్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 11 :** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా చెప్పుకుంటున్న 'మీడియా' రోజురోజుకూ దయనీయ స్థితి చేరుకుంటోంది. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఈ రంగంలోకి వస్తున్నవారు.. కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం లేక సమాజం ముందు ఓటమి అంగీకరించలేక.. ఈ రొంపిలో నుంచి బయటపడలేక కొట్టుమిట్టాడుతున్నారు. ఇక ఇందులో ఉన్న కొందరు తిమింగళాలను తట్టుకోలేక నరకం కూడా అనుభవిస్తున్నారు. ఆ బాధతోనే తనువు చాలించడానికైనా వెనుకా డడం లేదు. అలాంటి పరిస్థితులతోనే జర్నలిస్ట్ యోగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. ఎంతో నిఖార్సైన జర్నలిస్టుగా పేరున్న ఆయన ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం. తనతో పాటు తన గారాలపట్టి అయిన కుమార్తె అధ్యను కూడా తీసుకెళ్లడం జర్నలిస్టు లోకం జీర్ణించుకోలేకపోతుంది.దవృత్తినే దైవంగా భావిస్తూ ఉన్నత చదువులు చదివినా.. సమాజం, ప్రజలు, వ్యవస్థలంటూ.. కారు మబ్బులు అలుముకున్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే తపనతో సాగే ప్రయాణం లో జర్నలిస్ట్గా తాము, తమ కుటుంబం చీకట్లోకి జారుకుంటున్నామనే సత్యాన్ని గ్రహించలేక .. ఆర్థిక సమస్యల వలయంలో చిక్కుకుని నేడు, ఎవరికీ చెప్పుకోలేక ఎంతో మంది మధనపడుతున్నారు. కొంతమంది మీడియా ముసుగులో ఉన్న రాబందుల వెకిలి చేష్టలకు,వృత్తిలో నిలబడలేక, నిజాయితీ పరులు ఆత్మహత్యలవైపు అడుగులు వేస్తున్నారు.. అధికారులు,ప్రజాప్రతినిధుల గొప్పలు పెంచడానికి ,సంస్థలో తన స్థానాన్ని కాపాడుకోవడానికి పడే ఆందోళన,యాతన నేడు అనుభవించే సోదరులు ఎంతో మంది. ప్రజాస్వామ్యంలో తమ ఎదుగుదలకు,అధికారులకు ఉద్యోగంలో తమ ప్రసంశలకు కారణమైన జర్నలిస్ట్ లను ఆదుకునే నాథుడే లేడు. కేవలం ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రం తమ ప్రేమను ఒలకబోసి మేమన్నామంటారు. మనిషి జీవితంలో పుట్టుక-మరణం మాత్రమే స్థిరమైనవి. నాటి కరోనా నుండి నేటి వరకు సొంత ఇళ్ళులేక మరణం అనంతరం. పార్థీవ దేహాన్ని అంతిమ చూపుకు సైతం ఉంచే పరిస్థితిలు లేవంటే.. సమాజంలో ఇంతకంటే విషాదకరమైన పరిస్థితి ఏం ఉంటుంది. ప్రభుత్వాలు మారినా...అధికారులు మారినా...పాలకులు మారినా జర్నలిస్ట్ ల పరిస్థితులు మారడంలేదు...ఆదిశగా ఆలోచించే నాథుడు లేడు..అమర జర్నలిస్ట్ లకు అశ్రు నివాళులతో నేటి పోకస్ న్యూస్..


నేటి ఫోకస్ న్యూస్

కూతురుతో కలిసి యువ జర్నలిస్టు యోగి ఆత్మహత్య!

వరంగల్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-ఆగస్టు 10 :
వరంగల్ యువ జర్నలిస్ట్, తొలి వెలుగు చానెల్ స్టాఫర్గా పనిచేస్తున్న యోగి రెడ్డి తన కూతురు ఆద్య(9)తో కలిసి హన్మకొండ ఏకశిల పార్కుకు సమీపంలోని తన ఇంట్లో శుక్రవారం ఉరివేసు కున్నాడు. యోగి సంఘటన స్థలంలోనే మృతి చెందగా కూతురు ఆద్య ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలింది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. హన్మకొండలోని ఏకశి లా పార్కుకు సమీపంలో అద్దె రూంలో ఉంటున్న యోగి..శుక్రవారం ఉదయం నుంచే రూం నుంచి బయటకు రాలేదని తెలుస్తోంది. శుక్రవారం సాయంత్రం యోగి సన్నిహితులు ఆయన ఇంటికి వెళ్లిన సమయంలో ఎంత పిలిచినా స్పందించకపోవడంతో అనుమానంతో డోర్లు తొలగించి చూశారు. యోగి ప్రాణాలు కోల్పోయి కనిపించగా, అపస్మారక స్థితిలో ఉన్న ఆయన కూతురును కొంతమంది జర్నలిస్టులు, సన్నిహితులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. యోగి ఆత్మహత్యకు ఎందుకు చేసుకున్నాడనే విషయంపై స్పష్టత లేదు. కుటుంబ సమస్యలే కారణమా..? మరేదైనా ఉందా అన్నది తెలియాలి.

epaper.netifocusnews.com
11 Aug 2024 - Page 3

## చెరువులను కబ్జాదారుల కోరల్లోనుంచి కాపాడండి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-ఆగస్టు 11:**

హైద్రాబాద్లో కబ్జాకు గురి అయిన చెరువులను కాపాడుటకు మున్సిపల్ కార్పొరేషన్ చేస్తున్న కృషిని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఐ. ప్రతాప్ కుమార్ అభినందించారు. చెరువుల లో అక్రమ నిర్మాణాలు జరగడం వలన భారీ వర్షాలు వచ్చినప్పుడు ముంపునకు గురి అవుతున్నాయని అన్నారు. జి.హెచ్.ఎంసి. పరిధి లోని సంగారెడ్డి జిల్లాలో అనేక చెరువులు కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. చెరువుల లో అక్రమ నిర్మాణాలు చెప్పడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తద్వారా ఎండాకాలము లో బోరుబావులు ఎండిపోతాయని అలాంటి పరిస్థితి ఏర్పడక ముందే జాగ్రత్త పడాలని ప్రభుత్వాన్ని కోరారు. జన విజ్ఞాన వేదిక సంగారెడ్డి జిల్లా మహాసభలు నిర్వహించడానికి సన్నాహక సమావేశం సంగారెడ్డి లో జరిగింది. విద్యార్థుల కు విజ్ఞాన శాస్త్రం పట్ల మరింత అవగాహన కల్పించడానికి, వారిని భావి భారత శాస్త్రవేత్తలు గా తీర్చి దిద్దడానికి, ప్రజలలో మూఢ విశ్వాసాల ను తొలగించడానికి జన విజ్ఞాన వేదిక ఎన్నో ఏళ్ళ నుంచి కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. ఆగష్టు 18 వ తేదీన జిల్లా మహాసభలు సంగారెడ్డి లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఔత్సాహికులు ఎవరైనా ఈ సంస్థ లో సభులుగా చేరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమము లో ప్రధాన కార్యదర్శి పి.జాన్ పాల్, ఉపాధ్యక్షులు సోంశేఖర్, కోశాధికారి ప్రశాంత్ కుమార్,శశిధర్, జగన్మోహన్, బాలయ్యా తదితరులు పాల్గొన్నారు.


# పీఎంఆర్ సమక్షంలో ఘనంగా నిర్వహించిన మన్నె వెంకటేష్ జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఆగస్టు :11**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులుమామిడి రాజు క్యాంపు కార్యాలయంలో యువనాయకుడు , మన్నెంలో మొనగాడు, చుక్కల్లో చంద్రుడు , దాన కర్ణుడు , మనసున్న మహారాజు, చేవెళ్లకు చంద్రుడు, అందరి అభిమానాన్ని పొందిన వ్యక్తి , పేదల పెన్నిధి యువ కిశోరం ఫిషరీస్ రంగారెడ్డి జిల్లా సంఘం కన్వీనర్ మన్నె వెంకటేష్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శాలువా మరియు పూలమాలతో సన్మానించి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రానున్న రోజులలో వెంకటేష్ మంచి నాయకుడిగా



ఎదగాలని వారు స్వచ్ఛందంగా చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అనాథ పిల్లలకు మంచి భోజనం అందించడం, వారి చదువుకు అవసరమగు నోటు పుస్తకాలను అందించడం, పేదవారికి అండదండగా నేనున్నానంటూ ప్రజాసేవలో ముందుకు కొనసాగుతున్నటువంటి మన్నె వెంకటేష్ ని పులిమామిడి రాజు అభినందించారు. ఇట్టి



కార్యక్రమంలో చంద్రశేఖరప్ప, మాణిక్యం, సుభాష్ , సత్యం, బుసరెడ్డిపల్లి వెంకటేశం, మునిపల్లి రమేష్, మనోజ్, అనిల్ రాగం, అఖిల్ , తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ హట్స్ లో శ్రావణమాస బోనాలు

### హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 11:**



శ్రావణమాస బోనాల పండుగను పురస్కరించుకొని, కంటోన్మెంట్ నియోజకవర్గం 1వ, 2వ, 3వ, 4వ వార్డులలో కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మూడవ వార్డు అంబేద్కర్ హట్స్ లో బోనాల పండుగను బస్తీ వాసులు ఘనంగా నిర్వహించారు. బస్తి మహిళలు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న, టి.ఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ హాజరయ్యారని, అంబేద్కర్ హట్స్ అధ్యక్షుడు సాంబ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా టి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని హైదరాబాద్లో బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపు ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట రాములు, దేవాలయ కమిటీ సభ్యులు గురువయ్య, సాయి దేవ్, అంజి, వెంకట్, జంగమ్మ, శోభ, సంతోషమ్మ, అంబేద్కర్ హట్స్ బస్తి ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరిని అమ్మవారు చల్లంగా చూడాలి



### బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 11:**

శ్రావణమాస బోనాల జాతర పురష్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, అన్నా నగర్ చౌరస్తా లోని శ్రీ పోచమ్మ, పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ, బీరప్ప ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులు సమర్పించిన వోడి బియ్యంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్



ప్రజలను చల్లంగా చూడాలని సుఖశాంతుల ఉండాలని వివిధ ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లని ప్రార్దించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత బి.ఎన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నేత సంద్రపాటి నాగరాజు, అజిత్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, దుర్గయ్య, నరేందర్, జహంగీర్, శ్రీకాంత్, మహేష్, బండారి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కంటోన్మెంటులో బోనాల పండుగ

### వివిధ ఆలయాలలో నాగినేని సరిత ప్రత్యేక పూజలు, ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు

### తెలంగాణ ఉద్యమకారులు పెద్దల నరసింహ దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 11:**



అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత, తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ద నరసింహ శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కాక కూడా, తదితర ప్రాంతాలలో ఉప్పలమ్మ దేవాలయం, ముత్యాలమ్మ, ఈదమ్మ, నల్ల పోచమ్మ, కట్ట మైసమ్మ ఆలయాల కమిటీ సభ్యులు ఆహ్వాన మేరకు హాజరైన సరిత, మరియు పెద్దల నరసింహ దంపతులు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిని చల్లగా చూడాలని అమ్మవారిని కోరునట్లు వారు తెలిపారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన పెద్ద నరసింహ దంపతులను, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరితను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్రీనాథ్ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు విష్ణు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**నేటి ఫోకస్ న్యూస్ (ప్రతినిధి )జహీరాబాద్ ఆగస్టు 11**

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలో మహాత్మా బసవేశ్వరుడి అనుభవ మండపంలో నిత్య సామూహిక ప్రార్ధనలు పూజలు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిగుల శరణప్ప గారు ప్రధాన కార్యదర్శి భీమశంకర్ గారు యూత్ అధ్యక్షులు ప్రశాంత్ గారు రమేష్,సతీష్, సాబాది శ్రీనివాస్ మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# అచ్చంపేట లింగాల చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల రాస్తారో

**– ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకు లేదు...**

**– రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం..**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 11:

భారత రాజ్యాంగం 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కూడలి లోని లింగాల రోడ్డు పై మాలలు అందరూ కలిసి రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల గవర్నర్ ద్వారా పార్లమెంటులో చర్చించిన అనంతరం మాత్రమే పార్లమెంట్లో తీసుకున్న నిర్ణయానికి అధికరణ ఉంటుందన్నారు. మొన్న ప్రకటన ఇచ్చినది వన్ బై త్రీ మెజార్టీ కేవలం ఇది నరేంద్ర మోడీ కుట్రతో భాగంగా మాత్రమే వర్గీకరణకు సుప్రీంకోర్టులో ఉన్నటువంటి తమ జడ్జిస్ ద్వారా ప్రభుత్వానికి అనుగుణంగా ఉన్నట్లు మందకృష్ణ స్వయంగా ప్రధాని మోడీ దగ్గర ప్రెస్మీట్లో చెప్పారన్నారు. అక్కడ తీర్పుకు ఏమాత్రం సంబంధం లేదని ప్రధాని మోడీ వల్లనే ఏకపక్షంగా వర్గీకరణ జరిగిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఉన్నతమైనటువంటి పదవిలో ఉండి వ్యక్తి రాగద్వేషాలకు అతీతంగా ఉంటానని ప్రమాణం చేసినటువంటి వ్యక్తి ఈ విధంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో తీర్పు ఇచ్చేలా చేయడం ఇంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు రాష్ట్ర ప్రజలు నియోజకవర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు గమనించవలసిందిగా వక్రీకరించిన తీర్పును వ్యతిరేకిస్తూ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసేందుకు ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మాజీ సర్పంచ్ హరిచంద్ర తోపాటు మాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

భవాని నగర్ లో 10 లక్షల వ్యయం తో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అదేవిధంగా వి ఎస్ టి కాలనీలో 10 లక్షల రూపాయల తో సిసి రోడ్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, ఇంద్రానగర్ శేఖర్, నిర్మలా రెడ్డి, గణేష్, శ్రీను యాదవ్, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం

**రాచులూరు గ్రామ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ దాంతోజు శ్రీనివాస్ చారి**

నేటి ఫోకస్ న్యూస్ ,రంగారెడ్డి:



గ్రామ దేవతల విశిష్టత శ్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే బోనాల ద్వారా అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి ,సాంప్ర దాయాలకు నిదర్శ నమని, శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా రాచు లూరు గ్రామ ప్రజలందరికీ బోనాల శు భాకాంక్షలు తెలియజేసిన దాంతోజు తెలంగాణ శ్రీనివాస చారి ఈ సందర్భంగా ఆయన గ్రామ దేవతలను దర్శించుకొని ఆ తల్లుల దీవెనతో ప్రజలందరు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అయన తెలిపారు

# బోనకల్ శాంతి నిలయంకు 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 11:



బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంకు విజయవాడకు చెందిన కీ.శే బొమ్మిన దుర్గామల్లేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొమ్మిన యుగంధర్ 15000 రూపాయలు విలువచేసే 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకురాల్లు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ 2.5 క్వింటాళ్ల బియ్యం అందజేసిన బొమ్మిన యుగంధర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయానికి పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు అన్నవరపు శ్రీనివాసరావు , సోను తదితరులు పాల్గొన్నారు.




# బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి

**బోనం సమర్పించిన బోర్డు ఉపాధ్యక్షులు రామకృష్ణ కుటుంబం**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 11:



సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని కాకగూడ బోనాలు సందర్భంగా కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ దంపతులు అమ్మవార్లకు బోనం సమర్పించారు. ఆదివారం కాకగూడ లోని, జడల మైసమ్మ, ఈదమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించి, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... బోనాలు మన సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అని, హైదారాబాద్ నగరానికి బోనాలు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని అన్నారు. అలాగే ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ సతీమణి, మాజీ బోర్డు సభ్యులు అనురాధ, బిజెపి వార్డ్ అధ్యక్షులు విజయ్, భిక్షపతి, శంకర్, పరశురామ్, బాలకృష్ణ, దినేష్, పాల్గొన్నారు.

# BJP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రైతు రచ్చబండ







నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (భామిని రఘుపతి) ఆగస్టు : 11

సదాశివపేట్ మండలం పొట్టుపల్లి గ్రామాల్లో రైతు రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గజ్జల ప్రేమెందర్ రెడ్డి గారు. %దీ జీ్రా% రాష్ట్ర ప్రధనకార్యదర్శి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , రాష్ట్ర నాయకులు దేశ్పండే జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదేలా మాణిక్ రావు, కిసాన్ మోర్చ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు జగన్ , పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంఘమేష్, చిన్న పట్టెల్ అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్, పొట్టి పల్లి ఉప సర్పంచ్ సాగర్ సీనియర్ కార్య కర్తలు ముఖ్య కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.